రంగుల కేళి.. హోలీ


బాల్కొండ మండల కేంద్రంలో..


ఆలూర్‌లో..


చందూర్‌లో..


వేల్పూర్‌లో రంగులు చల్లుకున్న యువకులు


బాల్కొండ మండల కేంద్రంలో.. పోలీసులు


పోచారంలో రంగులు చల్లుకుంటున్న పిల్లలు


నందిపేట: శాపూర్‌లో..


రుద్రూర్‌లో..


నవీపేట మండలం నాళేశ్వర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు

జిల్లాలో ఆదివారం రంగుల పండుగ హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాత బట్టలు ధరించి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా రోజంతా గడిపారు. చిన్నాపెద్దా తేడా లేకుండా కేరింతలు కొడుతూ పండుగ చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో ఆదివారం, మరికొన్ని గ్రామాల్లో సోమవారం హోలీ పండుగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. దీంతో శనివారం, ఆదివారం రాత్రి వేళల్లో కాముని దహనం కార్యక్రమం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


ముప్కాల్ మండలం కొత్తపల్లిలో కామ దహనం


నందిపేట: రాజానగర్‌లో..


సాలూర మండల కేంద్రంలో..


రుద్రూర్ మండలం చిక్కడపల్లిలో..


బోధన్ టౌన్: శక్కర్ నగర్ రామ్‌లీలా మైదానంలో..


ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో..

క్లుప్తంగా

ఏసీపీని కలిసిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బస్వారెడ్డిని ఆర్మూర్ మండల ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్మూర్ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఏసీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు భరత్ చంద్ర మల్లయ్య, ప్రవీణ్ పవార్, కాంతి గంగా రెడ్డి, మానస గణేష్, విద్యా గోపి కృష్ణ, నలంద ప్రసాద్, లిల్లిపుట్ రామకృష్ణ, మల్లేష్ గౌడ్, వంశి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్ గ్రామానికి చెందిన ఎల్ల రమేష్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యం బారిన పడి మరణించారు. దీంతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి ఆదివారం వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా లింబాద్రి అనే వ్యక్తికి ప్రమాదంలో కాలు విరగగా ఆయనను, అనారోగ్యంతో బాధపడుతున్న మరొకరిని పరామర్శించారు.

పలువురికి పరామర్శ



వేల్పూర్: మోతె గ్రామానికి చెందిన తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నిజామాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనని ఆదివారం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ.10 వేలు అందజేశారు. కుకునూర్ గ్రామంలో మగ్గి నారాయణ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

ఇష్టమైన రంగాలను ఎంచుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు ఇష్టమైన రంగాలను ఎంచుకుని కష్టపడి లక్ష్యాలను చేరుకోవాలని డిగ్రీ లెక్చరర్ స్టేట్ ర్యాంకర్ ఉప్పల శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ భార్గవి విద్యానికేతన్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాల్లో స్టేట్ ర్యాంకర్‌గా నిలిచిన ఉప్పల శ్రీనివాస్‌ను పాఠశాల యాజమాన్యం పట్వారి గోపి కృష్ణ, పట్వారి తులసి కుమార్, ప్రగతి ఘనంగా సన్మానించారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



భీమ్‌గల్: భీమ్‌గల్ మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు పర్స నవీన్ పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎస్సై హరిబాబుపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య అన్నారు. ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దొన్కంటి నర్సయ్య మాట్లాడుతూ..కొన్ని రోజుల క్రితం పర్స నవీన్ ఓ కేసు విషయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి, ఆ ఫిర్యాదు గురించి మాట్లాడుతున్నాడు. ఈ క్రమంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న పర్స నవీన్‌ను ఎస్సై హరిబాబు బయటకు నెట్టివేయడం విచారకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎస్సైను వెంటనే సస్పెండ్ చేయాలని, లేకుంటే నిరసనలు చేస్తామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు

రెంజల్(బోధన్): హోలీ పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. దూపల్లి, రెంజల్, సాటాపూర్ గ్రామాల్లో కుస్తీ పోటీలను నిర్వహించారు. పోటీలకు మహారాష్ట్ర నుండి మల్లయోధులు తరలివచ్చారు. చివరి కుస్తీపోటీల్లో మరాఠాలు తలపడి దూపల్లి గ్రామంలో చివరి కుస్తీపోటీలో వెండి కడియం కైవసం చేసుకున్నారు. వంద రూపాయల నుంచి ప్రారంభమైన పోటీలు చివరి కుస్తీకి రూ. వెయ్యిగా ప్రకటించారు. రెంజల్ ఎస్సై సాయన్న పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బోధన్ పట్టణం ఏకచక్రనగర్ కాలనీలో..



బోధన్‌టౌన్(బోధన్): హోలీ సందర్భంగా రెడ్డికా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఏక చక్రనగర్ కాలనీలో ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కుస్తీ పోటీల నిర్వహణలో రెడ్డికా సంఘం ప్రతినిధులు గుమ్ముల సాయిరెడ్డి, అశోక్ రెడ్డి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

సాలూర మండల కేంద్రంలో..



బోధన్: హోలీ పండుగను పురస్కరించుకుని ఆదివారం సాలూర మండల కేంద్రంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర ప్రాంత మల్లయోధులు కుస్తీ పోటీలకు అధిక సంఖ్యలో తరలి వచ్చి తలపడ్డారు. గ్రామ పెద్దలు విజేతలకు నగదు బహుమతులు అందించారు. ప్రతి ఏటా హోలీ పండుగ రోజు కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకులు తెలిపారు.

సొసైటీ అవినీతిపై ఫిర్యాదు చేస్తాం



కమ్మర్‌పల్లి: కోనసముందర్ సొసైటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఫిర్యాదు చేయనున్నట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి బి.వేణుగోపాల్ యాదవ్ వెల్లడించారు. ఆదివారం ఆయన కమ్మర్‌పల్లిలో మాట్లాడారు. సొసైటీ లావాదేవీలలో గడిచిన నాలుగు సంవత్సరాల్లో వరి కొనుగోలు, ఫెర్టిలైజర్ విక్రయాల ద్వారా వచ్చిన కమీషన్ రూ.80 లక్షల విషయమై చైర్మన్ సామ బాపురెడ్డి, సీఈవో రాజేశ్వర్‌లను రైతులు నిలదీస్తే పొంతనలేని సమాధానాలు చెప్పారని అన్నారు. కమీషన్ డబ్బులు ఎక్కడికి పోయినట్లని ప్రశ్నించారు. సొసైటీకి తాళం వేసే పరిస్థితి వచ్చిందంటే చైర్మన్, సీఈవోల అవినీతి బాగోతం ఏస్థాయిలో ఉందో స్పష్టంగా కనపడుతోందన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు దేవేందర్, పడిగెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికే ఆదర్శం మన సంస్కృతి


మాట్లాడుతున్న ఎస్‌వీ శివ కుమార్

పెర్కిట్(ఆర్మూర్): భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర బౌద్ధిక్ సహ ప్రముఖ్ ఎస్‌వీ శివ కుమార్ అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ పాఠశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఎస్‌వీ శివ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాచీన భారతంలో ప్రతి గ్రామానికి ఒక గురుకులం ఉండేదని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల యజమాని అల్జాపూర్ శ్రీనివాస్, దేవేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

డీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం

మాక్లూర్: తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల చేతికి రాజ్యాధికారం తెప్పించటం ఒక్క ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ)తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ప్రేమ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు డీఎస్పీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. జనాభాలో అధిక శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నప్పటికి రాజ్యాధికారం మాత్రం అగ్రవర్ణాల చేతుల్లోనికి వెళ్తోందన్నారు. దీనికి గల మూలలను వెతికి ప్రజల్ని జాగృతి పరచటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఏప్రిల్ 30న జరగబోయే రాష్ట్రస్థాయి ప్లీనరీ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ప్రదర్శించారు. మండల సీనియర్ నాయకులు గంగాధర్, నర్సయ్య, ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్, మహేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.


ప్లీనరీ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ప్రదర్శిస్తున్న డీఎస్పీ నాయకులు

'మట్టి స్నానంతో రోగ నిరోధక శక్తి'



రుద్రూర్: మండల కేంద్రంలోని ప్రకృతి వనంలో ఆదివారం పతంజలి యజ్ఞ సహిత యోగ కేంద్రం ఆధ్వర్యంలో మట్టి స్నానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 24 రకాల ఔషధ మూలికలతో సాధకులు మట్టి స్నానం చేశారు. ఈ సందర్భంగా పతంజలి యోగ సమితి రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు డాక్టర్ విశ్వనాథ్ మహజన్ మాట్లాడుతూ.. మట్టి స్నానం ద్వారా రోగ నిరోధక శక్తిని పెరుగుతుందన్నారు. రుద్రూర్ తాజా మాజీ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, రిటైర్డ్ టీచర్ కేవీ మోహన్, పతంజలి యోగ సమితి సభ్యులు పురుషోత్తం, మంచాల శ్రీనివాస్, ఎన్. బాల్‌రాజ్, లక్ష్మీ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

తానాకలాన్‌లో..



ఎడపల్లి(బోధన్): తానాకలాన్‌లో పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మట్టిస్నానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండలంతోపాటు నగరానికి చెందిన 300 మంది పాల్గొని మట్టి స్నానం చేశారు. మట్టి స్నానం చేయడానికి ఒక రోజు ముందు వేప, కల బంద, ఉసిరి, ఉత్తరేణి, తులసి, తిప్పతీగ, గోమూత్రం, గోపేడతో పాటు 42 మూలికలు, పుట్ట మట్టి, నల్ల మట్టి తెచ్చి 24 గంటలు నానబెట్టిన తర్వాత మట్టిస్నానానికి వచ్చిన వారికి అందిస్తామని పతంజలి యోగ సమితి నిర్వాహకులు ప్రభాకర్, ఆంజనేయులుగౌడ్, సూర కిరణ్ తెలిపారు.

నడక నరకప్రాయం..

- వన్నెల్(బి) నుంచి వేంపల్లి, రెంజర్ల రోడ్డు దుస్థితి
- కంకర వేసి తారు మరిచారు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

బాల్కొండ: బాల్కొండ మండలం వన్నెల్(బి) నుంచి ముప్కాల్ మండలం వేంపల్లి, రెంజర్ల లింకు రోడ్డును కలుపుతూ నిర్మించే రోడ్డుపై నడక నరకప్రాయంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రోడ్డు పనులు చేపట్టానికి గత ప్రభుత్వం రూ. కోటి నిధులను మంజూరు చేసింది. సెప్టెంబర్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదే సమయంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కంకర వేశారు కాని తారు వేయడం మాత్రం మరిచారు. రోడ్డు పనులు ప్రారంభించి ఆరు నెలలు గడుస్తుంది. పనుల్లో భాగంగా రోడ్డుపై కంకర వేసి నాలుగు నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఈ రోడ్డు గుండా నిత్యం పంట పొలాలకు వెళ్లే వారికి నరకం కనిపిస్తుంది. ఎన్నికల కోసం హడావుడి చేసిన పాలకులు ఇప్పుడు పట్టించుకోవడమే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు, పాలకులు స్పందించి వెంటనే రోడ్డు పనులను చేపట్టాలని రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు.


కంకర వేసి వదిలేసిన రెంజర్ల రోడ్డు

పలు రోడ్ల పరిస్థితి అంతే..

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావుడిగా మండల పరిధిలోని అనేక రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. కానీ తర్వాత ప్రభుత్వం మారడంతో ఆ రోడ్డు పనులను గురించి పట్టించుకోవడం మానేశారు. మండలంలోని బోదేపల్లి చౌరస్తా నుంచి గ్రామం వరకు, బాల్కొండ మండల కేంద్రం నుంచి కిసాన్‌నగర్ వరకు, కిసాన్‌నగర్, దుబ్బ నుంచి నాగాపూర్ శివారు వరకు ఇలా అనేక రోడ్లపై కంకర వేసి వదిలేశారు. ఎప్పుడు పనులు ప్రారంభిస్తారో కూడా అధికారులకే తెలియని వింత పరిస్థితి నెలకొంది. అధికారులు త్వరలోనే చేపడుతాం అంటున్నారు కానీ స్పష్టత ఇవ్వడం లేదు. పనులు వెంటనే పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

కైరో ప్రాక్టిక్ సెంటర్ ప్రారంభం



పెర్కిట్(ఆర్మూర్): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఆదివారం కైరో ప్రాక్టిక్ సెంటర్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో కైరో ప్రాక్టిక్ సెంటర్‌ను మామిడిపల్లిలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. అడ్వాన్స్డ్ చికిత్స విధానం ద్వారా వెన్ను పూసకు సంబంధించిన సమస్యలకు ఉపశమనం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్, హెచ్‌ఈవో సాయి, ప్రతాప్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఓం భీం బుష్ (తెలుగు) – 4.05 లైన్‌మెన్ (తెలుగు) – 7.15 గామి (తెలుగు) – 10.00
స్క్రీన్-2 –	ప్రేమలు (తెలుగు) – 12.00, 3.15, 6.30, 9.45
స్క్రీన్-3 –	ఓం భీం బుష్ (తెలుగు) – 11.00, 2.10, 6.05, 9.15
స్క్రీన్-4 –	రజాకార్ (తెలుగు) – 12.15, 3.30, 6.45, 10.00

భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం పండుగ


పట్టణంలోని సీఎస్‌ఐ చర్చిలో కొబ్బరి మట్టలతో స్వాగతం పలుకుతున్న చిన్నారులు, భక్తులు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని సీఎస్‌ఐ చర్చిలో ఆదివారం మట్టల పండుగ నిర్వహించారు. ముందుగా భక్తులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి చర్చి ఫాదర్ ప్రభాకర్ మాట్లాడారు. మట్టల ఆదివారం ఏసు క్రీస్తు జేరుసలేంలో ప్రవేశించిన కథనాన్ని గుర్తు చేస్తుందని, ప్రజలు నాడు తాటి మట్టలను ఊపుతూ స్వాగతం పలికారని వెల్లడించారు.

పడగల్ సీఎస్సై సెయింట్ జోన్స్ చర్చిలో..


పడగల్ సీఎస్ఐ సెయింట్ జోన్స్ చర్చిలో ..

వేల్పూర్: పడగల్ సీఎస్ఐ సెయింట్ జోన్స్ చర్చిలో ఆదివారం భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం పండుగ నిర్వహించారు. రెవరెండ్ ఎస్ ప్రేమ్‌రాజ్ సందేశాన్ని వినిపించారు. సంఘ నాయకులు టి.సందీప్, జే.దయానంద్, జి.వసంత్, టి.విజయ తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో..

మాక్లూర్: మండల కేంద్రంలోని మాదాపూర్ సీఎస్ఐ చర్చిలో ఆదివారం మట్టల ఆదివారం జరుపుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్ ఎమ్మాన్యుయేల్ రాజ్, పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.